2018 BC to
2018 AD

# CASTING COUCH

## (స్త్రీ లైంగిక దోపిడి)

కథలు

## మోహన రావు దురికి

(అంతర్జాతీయ రచయిత)








## క్యాస్టింగ్ కౌచ్
(స్త్రీ లైంగిక దోపిడి 'అతివాస్తవ కథల' సంకలనం)

## మోహనరావు దురికి *(తొలి తెలుగు అంతర్జాతీయ రచయిత)*

*సర్వహక్కులు రచయిత మోహనరావు దురికికి మాత్రమే చెందుతాయి. ఇందులోని కథలను, కథాశిల్పాన్ని, మాటలను, సంఘటలను ప్రేరణపొందినా, అనువదించినా, అనుకరించినా, అనుసరించినా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.*

*ఇందులోని కథలు, సంఘటనలు, పాత్రలు, పాత్రదారులు, పాత్రల పేర్లు కేవలం కల్పితాలు. ఎవ్వరినీ ఉద్దేశించి రాసినవుకావు. ఎవ్వరినో నొప్పించాలని రాసినవు కావు. ఎవ్వరరైనా బాధ పడితే అందుకు నేను బాధ్యత వహించను.*

ప్రథమ ముద్రణ : ఏప్రిల్, 2019

**ఇండియాలో**
వెల : 100/- (రూపాయలు వంద)

**అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలలో మాత్రం**

$ 2.50 (డాలర్లు రెండు పాయింట్ యాభై మాత్రమే)

## కథల మజిలీలు - వాటి మైళ్ళు రాళ్ళు


1. ఉలి చెక్కని శిల్పం
2. తడబడి - అడుగిడి
3. నిలువు దోపిడి
4. మనసుకు మసాజ్ ఉందా?
5. చెదిరిన కల - మనసు విల విల
6. ఆ వీడియో బయట పడితే.....
7. కాళ్లు రాగానే సంబరం కాదు - కళ్లు పడే పాట్లు చూడు
8. కాలం చూడని కథ
9. మహానటి
10. ఆత్మలు - అంతరాత్మలు - ప్రేతాత్మలు
11. ఆకెళ్లి ముల్లు మీద పడితే?
12. ఒంటి జడ సీతకు - రెండు పిలకల పంతులు
13. వలలో చిక్కితే గిలగిల
14 ఓ పశువుకు - ఆమె బలిపశువు
15. శీలానికి శిలువ
16. 'గే'తో ముద్దుగుమ్మ పెళ్లి!
17. హింసను మించిన జీవహింస
18. కులం నేర్పిన కులుకులు
19. ఉదయం లేని రాత్రి
20. అభిమానం కాటేస్తే?
21. గొడ్రాలు గొంతుక
22. పగటి కలలు - రాత్రి విలవలలు
23. ఆమెకు ఆత్మాభిమానం ఎక్కువ
24. నరకంలో స్వర్గం
25. ఆమె - అతను - కక్కుర్తి
26. ఆకులు లేని పువ్వు !
27. నీచులు - నికృష్టులు
28. చీకటి కోణం
29. తేనె పూసిన కత్తి
30. శృంగార శంఖారావం
31. శీలానికి చెదపట్టింది
32. సరిగమల సరసం
33. కసి + క్రోదం + పగ = ప్రతీకారం
34. కలల కౌగిటిలో నలిగితే
35. నిప్పుకణం చల్లబడింది
36. ఊరిలో కోటి కోరికలు
37. మగాడు ఎప్పటికీ మగాడే
38. మూడు కాళ్ల పట్టెమంచం

# 1. ఉలి చెక్కని శిల్పం

అరుంధతి టీనేజీ దాటి దోరవయసులోకి అడుగుపెట్టి ఆరు నెలలే. చాలా లేతగా, నున్నగా, జక్కన చెక్కని శిల్పంలా, అజంతా గుహలు చూడని అందంలా, రవి వర్మ చూడకుండానే కన్ను మూసి అందంలా ముగ్ధ మనోహరంగా ఉంది. ఆమె తప్పటడుగుల నుంచే కూచి పూడి నాట్యంలో పేరుపొంది నాట్య మయూరిగా ఎదిగింది. సనాత సంప్రదాయాలకు, విలువలకు, కట్టుకూ - కట్టుబాట్లకు ఆమె నిలువెత్తు అద్దం. ఆమె తల్లి వసుంధర కూడా నాట్య మయూరిగా ప్రసిద్ధిగాంచింది.

"అమ్మా! నేను ముందే చెపుతున్నాను. ఈ నిర్మాత నన్ను లాలిపాప్‌లా చప్పరిస్తానంటే నేను ఒప్పుకోను" ఎందుకైనా మంచిదని అరుంధతి ముందే తల్లిని హెచ్చరించిది.

"ఛీ! ఏమిటే ఆ మాటలు? ఈ నిర్మాత చంద్రయ్య అందరిలాంటి కక్కుర్తి మనిషి కాదు. పైగ ఎన్నో సినిమాలు నిర్మించి ఎందరో కొత్తమ్మాయిలను వెండి తెరకు పరిచయం చేసిన మహానుభాహుడు. అతని గురించి అందరు చాలా గొప్పగా చెప్తారు. పైగా కీళ్లు అరిగిన ముసలివాడు. పదా" అని శ్రీ కనకమహా లక్ష్మీ కార్యాలంలోకి నడిచింది. అప్పటికే అక్కడ పాతికమంది కొత్తమ్మాయిలు హీరోయిన్ వేశాల కోసం పడిగాపులు కాస్తున్నారు. అందులోంచి ఒక్కమ్మాయికే అవకాశం వస్తుంది. ఎవరి టెన్షన్‌లో వాళ్లు కూర్చున్నారు.

ఇచ్చిన అపాయింట్ మేరకు చంద్రయ్య రాహుకాలం దాటగానే వచ్చాడు. అందరు నిలబడి ఎంతో వినయంతో నమస్కారం చేశారు. చాలా మంది అమ్మాయిలతో పాటు అరుంధతి కూడా అతనికి పాదాభివందనం చేసింది. అతను కూడా అంతే గౌరవంతో వాళ్లను దీవించి తన ఛాంబర్ గదిలోకి వెళ్లాడు. అతని వెనకే కొత్త దర్శకుడు మాణిక్యం వచ్చాడు. పాదాభివందనం చేయని నలుగురు మోడ్రన్ అమ్మాయిలను మీరు హీరోయిన్‌గా పనికిరారని వెంటనే తిరుగు టపాలో వెనక్కి పంపాడు మాణిక్యం.

అరుంధతి, వసుంధర ఆశ్చర్యపోయారు.

అమ్మాయిలు ఆల్బం పట్టుకుని ఆ ఛాంబర్ గదిలోకి వెళ్లి వస్తున్నారు. రెండు గంటలతరువా అరుంధతి, సుంధరి ఇద్దరు ఛాంబర్ లోకి వెళ్లారు.

ఎందుకైనా మంచిదని తండ్రిలాంటి వాడనుకుని అరుంధతి మరోసారి చంద్రయ్య కాళ్లు మొక్కింది. ఇంకా ఎందుకైనా మంచిదని ఈ సారి వసుంధర కూడా అతని కాళ్లు నమస్కారం పడేసింది.

అతను సంతోషిస్తు "గాడ్ బ్లెస్ యూ. జై సాయిరాం" అంటూ దీవించాడు. అతను కిళ్లీ నములుతూ అరుంధతి పోటోలు చూసిఎదురుగా నిలుచున్న మాణిక్యాని కిచ్చాడు.

అతను కూడా వాటిని పరిశీలనగా చూసి "ఈ అమ్మాయి కంటే ఆ బెంగుళూరు అమ్మాయి బెటర్ అవుతుంది సార్" ఎంతో వినయంగా నిర్మోహమాటంగా చెప్పాడు.

అరుంధతి ముఖం పాలిపోయింది. అప్పటివరకు తనను తాను గొప్ప అందగత్తెనని గర్వపడింది. కాని తనను మించిన అందగత్తెలు కోకొల్లలుగా ఉన్నారని బాధ పడింది. అంతకు ముందు చిన్నా చితక కంపెనీల నిర్మాతలు తెగ పొగిడి అవకాశమిస్తామని ముందు కొచ్చారు. కాని తీరా 'కమిట్‌మెంట్' కావాలని బేరానికిదిగేసరికి వాళ్లను లోలోనే తిట్టుకుని సారి చెప్పింది.

కాని సినిమాను సినిమాగ తీస్తు, వ్యాపారాన్ని వ్యాపారంగా తీసే ఇలాంటి అసలు సిసలు నిర్మాతలు, దర్శకులు ఎలాంటి మొహమాటానికి పోరని, అందాల ఎరవేసినా చిక్కరని తెలుసుకుంది.

సుంధరి కళ్లలో నీళ్లు సుడులు తిరుగుతున్నాయి. లక్షల్లో ఒక్కతైన తన అందాల కూతురు తప్పకుండా వాళ్లకు నచ్చుతుందని కోటి ఆశలతో వచ్చింది. ప్రతి తల్లికి తన కూతురే అతిలోక సుంధరి అనిపిస్తుంది. అది వేరే విషయం.

చంద్రయ్య పక్కనున్న డబ్బాలో కిళ్లీ ఉమ్మేసి దర్శకుడితో "నిజమే. చూడ్డానికి ఈ అమ్మాయి బాగోలేదు. కాని పోటోజెనిటిక్ ఫేస్‌లా వుంది. జమునను కూడా ఇలా తిరిస్కరించినవారే. కాని పోటోసెషన్ పట్టి పోటోలు తీసి అవకాశమిచ్చారు. కాబట్టి ఫోటో సెషన్ పెట్టు. అప్పుడు నిర్ణయిద్దాం" అని మరో కిళ్లీ వేసుకున్నాడు.

అరుంధతికి పోయిన ప్రాణం కొన ఊపిరితో తిరిగొచ్చింది. వెంటిలెటర్ పెట్టినట్లుంది. మాణిక్యం అయిష్టంగానే పోటోసెషన్ డేట్ వాళ్లకు చెప్పి పంపాడు.

వెంటనే చంద్రయ్యతో "సార్. ఈ అమ్మాయి సూపర్‌గుంది సార్. ఇంకా పోటో సెషన్ ఎందుకు? డబ్బు దండగా" అన్నాడు.

అతను కిళ్లీ నములుతూ "తెలుసులెవయ్యా! బొంబాయ్ హీరోయిన్ కంటే బాగుంది. మనం వెంటనే ఒకే చేస్తే వాళ్లు చెట్టెక్కి రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తారు. ఆ అమ్మాయి నచ్చలేదని ఫస్ట్ కాపీ వచ్చే వరకు నువ్వు ఇలాగే గుణుగుతూనేవుండు" అని కన్నుకొట్టాడు.

ооо

వారం రోజుల హడావుడి తరువాత చంద్రయ్య తన ఛాంబర్‌లో ఒక్కడే కూర్చుని అరుంధతి ఫోటోలు బాగా పరిశీలించి కిళ్లీ నమన లడం ఆపడి "పోటోల్లో పర్వాలేదు. కళ్లు కొంచెం పెద్దగా వుంటే నిత్యామీనన్‌లా వుండేది. ఆ నడుము కొంచెం సన్నగా ఉంటే ఇలియానా లాబాగుండేది. సరే! సర్దుకుపోదాం. ఇంతకీ మీ వారు ఏంచేస్తుంటారు?" అడిగాడు.

ఎదురుగా అరుంధతి, ఆమె పక్కన కూర్చున వసుంధం ముఖాలు అప్పుడు వికసించాయి. వసుంధర మురిసిపోతూ "మావారు బిజినెస్‌మ్యాన్. దుబాయ్‌లో ఉంటారు" చెప్పింది.

ఆ మాటలు నమ్మని అతను "సారి. మరోలా అనుకోకండి. ఆస్పత్రికి రోగులు మాత్రమే వెళ్లినట్లు - సినిమాల్లోకి వచ్చే వాళ్లతా కాపురా లు కూలిన వాళ్లు, సగం విధవరాళ్లు - అంటే మొగుడు వదిలేసిన ఆడాళ్ల కూతుళ్లే ఎక్కువగా వస్తుంటాయి. లేదా కుంతిలా పెళ్లి కాకుండానే తల్లిగా మారిన వాళ్లు, చాలా మందితో కాలుజారిన వాళ్లూ వస్తుంటారు. పెళ్లయ్యిన వాడికి రెండో భార్యగానో, కీప్‌గానో వున్న వాళ్లే వస్తుంటారు.వాళ్ల ఆశ ఒక్కటే-తన కూతుర్ని హీరోయిన్ని చేసి ఆమె కష్టం మీద బతకాలని చూస్తారు" నిర్మోహమాటంగా అన్నాడు.

అది నిజమా అన్నట్లు తల్లి కూతుళ్లు ఆశ్చర్యంతో చూసుకున్నారు.

వెంటనే అతను "అందరు అలాంటి వాళ్లని చెప్పను. కాని 90 శాతం వరకు ఇలాంటి కేసులే సినిమాల్లోకి వస్తుంటారు. ఒక్కరో ఇద్దరో సంప్రదాయ కుటుంబం నుంచి వస్తుంటారు. కావాలంటే నేటి టాప్ టెన్ హీరోయిన్లనే తీసుకొండి. అనితను తీసుకొండి. వాళ్ల అమ్మకు ఇంకా పెళ్లే కాలేదు. భవ్యను తీసుకొండి - తండ్రెవరో ఇంకా తెలియదు. పల్లకి వాళ్ల అమ్మను వాళ్ల నాన్న చిన్నప్పుడే వదిలేశాడు. ఆమె ఇప్పుడు పంజాబి వాడికి తాళి కట్టని భార్యగా ఉంది. వాడి మొదటి భార్య ముగ్గురు పిల్లలతో పంజాబ్‌లో ఉన్నారు. వాడు హైదరాబాద్‌కి వచ్చిన ప్రతిసారి ఆమెతో ఉంటాడు. చందన తల్లికి ముగ్గురు మొగుళ్లు. దాదాపు అందరి పరిస్థితీ ఇదే! ఈ చెత్త అంతా ఎందుకు లెండీ. నా అంచన కరెక్ట్ అయితే మీ భర్త మిమ్మల్ని వదిలేసుంటాడు. ఇప్పుడు మీరు దుబాయ్ వ్యాపారితో ఉంటున్నారు కదూ?" అడిగాడు.

పక్కలో పిడుగు పడ్డట్టు తల్లి కూతుళ్లు ఉలిక్కిపడ్డారు. అది పచ్చి నిజం కాబట్టి.

"అయ్యేరామా! ఏమిటి సార్ ఆ పాడు మాటలు? అతను నాకు తాళి కట్టిన భర్త. దీనికి సొంత తండ్రి. కావాలంటే మా పెళ్లి పోటోలు చూపిస్తాను" అని జాకెట్‌లోంచి తాళి తీసి కళ్లకు హత్తుకుంటూ చెప్పింది. ఆ మాటల్లో బలం లేదు.

అలాంటి వాళ్లను ఎందర్నో చూసిన అతను చిన్నగా నవ్వి "సర్లేండి. మీ చరిత్ర నాకెందుకు? ఇక అసలు విషయానికొస్తాను. నేను నా భాగస్వాములు కోట్లు గుమ్మరించి రాత్రనక పగలన సినిమాలు నిర్మించి అలిసిపోతుంటాము. అప్పుడప్పుడు రిలాక్స్ కోసం అరుంధతి నా కోరిక తీర్చాలి. నేనే కాదు - నా పార్ట్‌నర్ కోరిక కూడా తీర్చాలి. అవసరమైతే హీరో, క్యారెక్టర్ ఆర్టిస్టులు బెల్లం ముక్కలా చప్పరించినా ఒప్పుకోవాలి. చాక్లెట్లా మెత్తబడతాను, లాలిపాప్‌లా కరిగిపోతాను అనొద్దు" ఏ మాత్రం మొహమాట పడకుండా చెప్పాడు.

తల్లి కూతుళ్లు ఉలిక్కిపడ్డారు. ఇలాంటిదేదో ఉంటుందని తెలుసు. కాని ఇంత పచ్చిగా అడుగుతాడని అనుకోలేదు.

వసుంధర చాలా ఇబ్బందిగా పైట నిండుగా కప్పుకుని "సారి సార్. మా అమ్మాయి అలాంటిది కాదు. మేము సనాతన సంద్రాయవాదు లము" వినయములో ఏమాత్రం తేడాలేకుండా దండం పెట్టింది.

"అయితే ఉద్యోగం చేసుకోవచ్చుగా?"

"కళామతల్లి సేవ చేద్దామనీ" అరుంధతి భయపడుతూనే వినయంగా చెప్పింది.

"సొల్లు సోది చెప్పకండి. సినిమాల్లో కోట్లు వస్తాయి. అదీ మీ ఆశ. అదేం దురాశ కాదు. మనిషి ఆశ పడడంలో తప్పు లేదు - నాలా."

"నిజమే సార్. కానీ మా కిష్టం లేదు" వసుంధర నిర్మోహమాటంగా చెప్పింది.

"సరే. అది మీ ఇష్టం. మీ పీకల మీద కత్తి పెట్టి ఎవ్వరూ మిమ్మల్ని బలవంతం చేయరు. మీ పీక మీద కత్తి పెట్టి తెర మీద అందా లను ఒలకబోయమని చెప్పరు. పరిశ్రమ ఎవ్వరినీ రమ్మనదు - ఎవ్వరినీ పొమ్మనదు. నేను పది మంది హీరోయిన్లను తయారు చేశాను. మొదటి సినిమావరకు చెప్పినట్లు వింటారు. కొంచెం మార్కెట్ రాగానే కళ్లు నెత్తి కెక్కుతాయి. పోన్ చేసి ఒక్కసారి రమ్మంటే రారు. ఇక్క డ ఎవరి స్వార్థం వాళ్లది. మీ అవసరం కోసం మీరొస్తారు. మా అవసరం కోసం మేము వాడుకుంటాము. ఇద్దరికి కుదిరితేనే పని జరుగు తుంది. లేదా ఎవరి దారి వాళ్లది. ఇందులో బలవతం ఏమీలేదు."

"సార్. మీరు పెద్దవారు. మీకు చెప్పెంత దానిని కాదు. మా అమ్మాయిని ఆ ఒక్క విషయంలో కరుణించి..." వసుంధర చేతులు జోడించింది.

అతను నిట్టూర్చి "ఒకవేళ నేను జాలితో అరుంధతికి అవకాశ మిచ్చినా ఆమె నాతో కమిట్‌కాలేదంటే ఎవ్వరూ నమ్మరు. ఆడది చెడి పోకుండా సినిమా రంగంలో ఎదిగిందంటే నమ్మడానికి జనం వెర్రివాళ్లు కాదు. మరీ ఆంతగా బాధపడకండి. మేము ఏం చేసినా ఈ సిని మా వరకే. ఈ సినిమా విడులయ్యాక మీరెటో - మేమెటో" అన్నాడు.

"వద్దు సార్. సినిమా రంగం ఇంతగా దిగజారిందిని తెలిస్తే వచ్చేదానినే కాదు" వసుంధర బాధ పడుతూ అన్నది.

అతను కుర్చీలో వెనక్కి ఒరుగుతూ ఎంతో ఓపికతో "దిగజారని ఒక్క రంగం పేరు చెప్పండి. అన్ని రంగాల్లో రేపులు జరుగుతాయి. కాని ఒక్క సినిమా రంగంలోనే రేపులు జరగవు. ఎందుకంటే చాలా వరకు శీలానికి నీళ్లొదిన వాళ్లే సినిమాల్లోకి వస్తారు. మీ ఇంటికొస్తే

## 24. నరకంలో స్వర్గం

"ఈరోజు సెకండ్‌సండే కదా? షూటింగ్ ఎందుకు పెట్టావ్?" ప్రముఖ దర్శకుడు దామోదర్ భార్యా పంకజం కోపంగా అడిగింది. కాదు నిలదీసింది.

"పది మంది ఆర్టిస్టుల కాంబినేషన్ దొరకలేదు. అందుకే ఈ రోజు కూడా షూటింగ్ పెట్టాల్సి వచ్చింది" దామోదర్ షూజ్ కట్టుకుంటూ చిరాకుగా బదులిచ్చాడు. సమయం ఉదయం ఆరు గంటలు.

"నీ బోడి సినిమా కథలు నమ్మడానికి నేను ప్రేక్షకురాలిని కాదు. నీ పెళ్లాన్ని. నువ్వు వెళ్లేది ఆ హీరోయిన్ లత గురించి. దానిని చూడకుండా నువ్వు ఒక్కరోజు కూడా బతికిచావవని నాకు తెలుసు. నీ కన్ను దాని జున్ను లాంటి అందం మీద పడిందని నాకు తెలుసు. అందుకే ఈరోజు కూడా షూటింగ్ పెట్టావని కూడా నాకు తెలుసు. నీ చపలబుద్ధి నాకు తెలుసు" ఇంటి కప్పు ఎగిరిపోయేలా అరిచింది. ఆర్.సి.సి. స్లాబ్ కాబట్టి ఎగిరిపోలేదు.

ఇంటిముందు నిలుచున్న నిర్మాతలు, దర్శకశాఖలో పని చేసే కుర్రాళ్లు ముసిముసిగా నవ్వుకున్నారు. ఇది రోజూ ఉండే బాగోతమే. ఆమె మద్రాసులో చిన్నపాటి రాజకీయనాయకురాలు. ఆమె తండ్రి మంత్రి, ఆమె కంత్రి. ఆమె బుద్ధి జగత్‌జంత్రి.

దామోదర్ ఉద్యోగం చేసేరోజుల్లో ఆమె ప్రేమించి పెళ్లి చేసుకుంది. కాని ముగ్గురు పిల్లలు పుట్టాక ఆ కొలువుకు అతను పంగనామం పెట్టి, పెళ్లాం బొట్టును అటుకున పెట్టి, సినిమాల మీద మోజుతో ఆమెకు చెప్పాపెట్టకుండా మద్రాసుకు పారిపోయాడు. కొంతకాలం నానా కష్టాలుపడి మొదటి సినిమాతోనే తిరుగులేని దర్శకుడిగా ఎదిగాడు. ఆ తరువాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. చిన్న సినిమాల పెద్ద దర్శకుడిగా సంవత్సరానికి పది సినిమాలు చేసి నాలుగుచేతులా సంపాదిస్తు పరిశ్రమకు పెద్ద దిక్కుగా ఎదిగాడు. కోట్లు సంపాదించి ఆమె చేతుల్లో పెట్టాడు. ఆమె సంతోషించింది. కాని అతను హీరోయిన్ల మోజులోపడి తనను ఎక్కడ వదిలేస్తాడేమోనని భయపడుతోంది. అందుకే భయపెట్టిస్తోంది.

అతను కోరితే డేట్లు ఇవ్వని పెద్ద హీరో లేడు. అతను కోరితే ఆ కోరిక తీర్చననే హీరోయిన్ కూడా లేదు. అతని సినిమాలో నటించడానికి ప్రముఖ హీరోయిన్లు పోటీపడతారు. అతని సినిమాలో అవకాశం వచ్చిందటే ఆ హీరోయిన్‌కి పండగే. రాగానే అతని మీద అతని మీద వాలి ముందుగా "బావా" అని వరస కలుపుతారు. అతను ఒప్పుకుంటే ఎన్ని రాత్రులైనా అతనితో గడుపుతామని ఏకంగా సెట్‌లో గర్వంగా చెప్పుకుంటారు.

వాళ్లు ఇంట్లో ప్రత్యేకంగా వండుకొచ్చి సెట్‌లో అతనికి ప్రేమతో తినిపిస్తారు. పంకజం మధ్య మధ్యలో రైడింగ్ చేసినట్లు సెట్ కొచ్చి ఆ భోగం ప్రేమలు చూసి బండబూతులు తిడుతుంది. హీరోయిన్‌ల జుట్టు పట్టి సెట్‌లోనే తిప్పి తిప్పి కొట్టింది. అసలే ఆమె ఊళ్లో పెరిగిన నాటు కోడిలాంటిది. ఎక్కడా విచక్షణ చూపదు. తన మొగుడిని ఎవతైనా వల్లో వేసుకుంటే చంపి జైలు కెళతానని పబ్లిగ్గా తొడ గొట్టి హెచ్చరిస్తుంది.

అందుకే ఆ గయ్యాళి భార్యంటే దామోదర్‌కి చచ్చేంత భయం. ఆమె విడాకులిచ్చే బాపతు కాదు. ఆమె మూడుముళ్లు తెంచితే తొమ్మిది ముళ్ల పాడే ఎక్కిస్తుందని తెలుసు. ఆమె నోటికి తగలడు. దర్శకత్వం శాఖలో, ప్రొడక్షన్‌లో ఆమె తన మనుషులను సి.ఐ.డి లుగా పెట్టింది. అతని ప్రతి కదలికను ఎప్పటికప్పుడు తెలుసుకుంటుంది. ప్రతి చిన్న విషయాన్ని వాళ్లు మోసేస్తారు. ఆమె మెప్పుపొందుతారు. ఎవడైనా నిజం దాచితే ముందు వాడి భరతం పడుతుంది. అందుకే దామోదర్ తన అసిస్టెంట్లకు కూడా భయపడతాడు. ఆమెకు భయపడి ఇంటికి రాకుండా ఆఫీసులో పడుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

దామోదర్ తప్పు చేశాడో -చేయలేదో భగవంతుడికే తెలియాలి. కాని ఆమె పుట్టించిన పుకార్ల వల్ల మాత్రం అతను పక్కా స్త్రీలోలుడనే ముద్ర అటు పరిశ్రమో, ఇటు ప్రేక్షకుల్లో బలంగా నాటుకుపోయింది.

అతను షూజ్ వేసుకుని బయలు దేరుతుంటే పకంజం తలుపుకు అడ్డంగా నిలుచుని "నీ సినిమాల్లో మాత్రం మగాడు రాముడిలా బుద్ధిగా ఉండాలి, సీతను మాత్రమే ప్రేమించాలని నీతులు చెపుతావు. చెప్పేవి శ్రీరంగనీతులు, కాని దూరేది దొమ్మరి గుడిసెలు. పిల్లలు పెరుగుతున్నారు. కనీసం వాళ్ల దృష్టిలో దిగజారిపోకుండా మంచిగా బతికిచావు. నీతోటి దర్శకుడు వీరేష్‌ని చూసి బుద్ధి తెచ్చుకో. నీకంటే గొప్ప దర్శకుడు. అతను చిటికేస్తే పడని హీరోయిన్ ఉందా? అయినా వాళ్లను బుద్ధిగా 'ఏమ్మా' అని పిలుస్తాడు. వాళ్ల చేత్తో పచ్చి మంచినీళ్లు కూడా ముట్టుకోడు. మడి కట్టుకుంటాడు. సెట్‌లో షాట్ తరువాత వాళ్లకు ఆమడ దూరంలో కూర్చుని తన స్క్రిప్ట్ చదువుకుంటూ ఓ కార్మికుడిలా పని చేస్తాడు. నీలా హీరోయిన్లు 'వసేయ్ మరదలు పిల్లా' అని పబ్లిక్‌గా సరసాలు ఆడడు. షాట్ తరువాత వాళ్లు వండుకుని తెచ్చిన చికెన్ ముక్కలు, చేపల పులుసు తినడు. మేకప్ బాగోలేదనో, డ్రేస్ బాగోలేదనో నీలా వాళ్లను తాకడు. అందుకే అతని భార్య సుమలత అనుమానించకుండా,కాపలాకాయకుండా ఇంటి పట్టునుంటోంది. కాని కుక్కను కూడా కాపలా కాసే దౌర్భాగ్యం నాకిలా తగలడింది" ఎప్పటిలా దండం చదువుతోంది.

దామోదర్ ఆ కోపాన్ని డ్రైవర్ మీద చూపుతూ "వరెయ్ అంట్లు తోమే లేబర్ ఎదవా. త్వరగా కార్ తీయరా. నువ్వు చస్తే నీకు పిండాలు పెట్టి నీ పీడవిరగడ చేసుకోవాలని ఉందిరా. అందరికి చావొస్తుంది. నీకు చావు రాదేంటిరా ఎదవా? ఈరోజైనా కార్ ఆక్సిడెంట్‌లో చావరా. ఆ చల్లని వార్త వినాలని ఉందిరా" అంటు కారెక్కాడు.

డ్రైవర్ ముసిముసిగా నవ్వుకుంటూ కార్‌ని పరుగెత్తించాడు. ఆ తిట్లు ఎవరిని ఉద్దేశించి తిట్టాడో ఆమెకు తెలుసు.

ఆ కోపం భరించలేక టీ తీసుకొచ్చిన పనిపిల్ల దవడ పగల గొట్టి "టీని ఇంత రుచిగా పెట్టావేంటే ముదనష్టం దానా?" అని అరిచింది. ఆరోజు ఇంట్లో అందరికి చుక్కలు చూపించింది.

సాయంత్రం ఎప్పటిలా పబ్లిక్ మీటింగ్‌కి బయలు దేరబోయింది. ఈలోగా ఇంట్లో ఫోన్ మోగింది.

"మీటింగ్‌కు బయలు దేరుతున్నానయ్యా. మంత్రిగారు వచ్చారా?" ఆమె అడిగింది.

"అమ్మా! నేను అసిస్టెంట్ డైరెక్టర్ రాముని మాట్లాడుతున్నాను" గొంతు వినిపించింది. ఆమె నియమించిన సి.ఐ.డి బృందంలో ఇతనూ ఒకడు.

"చెప్పరా సన్నాసి?"

"మీ అనుమానం నిజమైందమ్మా."

"లలితను హోటల్‌కి తీసుకెళుతున్నాడా?"

"కాదమ్మా! మేము ఆమెను కనిపెతున్నామని తెలిసి, హీరోయిన్ దీక్షను బుక్ చేశాడు. 'పామ్‌గ్రో' హోటల్ 222 బుక్ చేశారు. అందులో ఆమె ఉంది. సార్ అక్కడికి బయలుదేరారు. నా పేరు చెప్పకండమ్మా" బతిమాలాడాడు.

ఆమె కోపం ఒక్కసారిగా నషాళానికి ఎక్కింది. వెంటనే కార్ తీసుకుని వాయు వేగంతో బయలుదేరింది.

పంకజం నెత్తురుతో తానం చేసిన దానిలా పెద్ద పెద్ద అడుగులేస్తు పామ్‌గ్రో హోటల్ రిసెప్షనిస్ట్ మీద విరుచుకుపడుతూ "ఇది సంసారులుంటే హోటలా? లేకా రెడ్ లైట్ హోటలా? ఎవడికిపడితే వాడికి గదులిచ్చి అసాంఘిక కార్యకలాపాలు చేయిస్తున్నారా? ముందు మీ హోటల్‌ని సీజ్ చేయిస్తా" అరుస్తు మెట్లు ఎక్కుతూ రెండో అంతస్తుకు పరుగెత్తింది.

వెళుతూనే గది 222 తలుపుని ధబేలున తన్నింది. తలుపు తెరిచిన దీక్ష భయంతో పంకజాన్ని చూసి గజగజ వణికింది. అప్పటికే ఆ పాప కార్యంకాస్తా పుణ్యకార్యంలా ముగిసినట్లు ఆమె స్నానం చేసి జుట్టు దువ్వుకుంటోంది.

పంకజం ముందూవెనకా ఆలోచించకుండా ఆమెను ఈడ్చి తన్ని "ఎవరి సంసారాలు కూల్చాలని ఇలాంటి పనులు చేస్తున్నావే ముదనష్టందానా? నీకు వేషాలు కావాలంటే దర్శకులను నీ అందచందాలతో పడేయకూడదే. ప్రతిభతో పడేయాలే" అని దవడలు వాయించింది. పారిపోకుండా ఆమె పొడవాటి కురులను కిటికి ఉచలకు కట్టింది. ఆమె అరిచి గీకొన్నా క్షమించలేదు.

పకజం దామోదర్‌ని వెతికింది. కనిపింపలేదు. కాని సాన్ననగదిలో ఎవరో స్నానం చేస్తున్నట్లు షవర్ చప్పుడు వినిపిస్తోంది.

ఇంకా కోపంతో స్నానాల గది తలుపు తన్ని "త్వరగా బయటకి రారా సచ్చినోడా! ఇన్నాళ్లకు రెడ్ హైండెడ్‌గా దొరికావు. స్నానం చేస్తే మురికి పోతుందే కానీ పాపం పోదురా. రారా నాయలా" గట్టిగా అరిచింది.

ఈలోగా తలుపు తెరుచుకుంది. పకంజం చావు కేక వేసింది. టవల్ చుట్టుకుని వచ్చింది దామోదర్ కాదు - దర్శకుడు వీరేషం.

ఆమె తన కళ్లనుతానే నమ్మనట్లు "ఓరి దొంగ సచ్చినోడా! నువ్వు కూడా ఇలాంటి వాడివేనా? ఇంట్లో సుమలత లాంటి బంగారం పెళ్లాన్ని పెట్టుకుని నీకు ఇదేం పాడుబుద్దిరా? నువ్వు శ్రీరాముచంద్రుడివి అనుకుని ఇన్నాళ్లు నిన్ను 'అన్నయ్యా' అని పిలిచాను కదరా ఎదవసచ్చినోడా" అరిచింది.

అతను భయంతో గజగజ వణికిపోతూ "నన్ను క్షమించు చెల్లెమ్మా! ఈ విషయం నా భార్యకు చెప్పి నా కాపురాన్ని కూల్చకు. నీకు పుణ్యముంటుంది" అని ఆమె కాళ్లు పట్టుకుని బతిమాలాడాడు.

"నీలాంటి తిరుగుబోతు నాకు అన్నయ్య ఏంట్రా ఎదవ సచ్చినోడా. ముందు కాళ్లొదులు" కసిరింది.

తన భర్త దొరకనందుకు సంతోషించాలో బాధ పడాలో అర్థంకాకా ఆమె కోపంగా అక్కడి నుంచి జారుకుంది.

కొందరు అంతే!

పకంజం లాంటి ఆడాళ్లు ఏదేదో ఊహించుకుని లేని హింసను పెంచి పోషించుకుంటారు.

సుమలత లాంటి మరికొందరు అన్నీ తెలిసీ ఏమీ తెలియనట్లు ఉన్న హింస నుంచి తప్పించుకుంటారు.

ఇందులో ఎవరో గొప్పో వాళ్లే నిర్ణయించుకోవాలి.

★ ★ ★

## 27. నీచులు - నికృష్టులు

పొద్దంతా చమటలు కక్కుతూ కష్టపడిన సూరీడు  అలసిపోయినట్లు మెల్లిగా కన్ను మూస్తున్నాడు. చీకటమ్మ ఒడిలోకి వెళ్లి స్వేదతీరాలని పడమర ఇంటి వైపు పరుగెత్తుతున్నాడు.  అప్పటికే చిటపటలాడిన నగరం చల్లబుతోంది. ఆఫీసుల్లో రోజంతా కష్టపడిన ఉద్యోగులు ఇళ్లకు తిరుగుముఖం పడుతున్నారు. అందరూ పొద్దంతా కష్టపడి రకరకాల పనులు చేస్తారు. కాని చీకటి పడగానే అందరూ చేసేది ఒకే పని - రాసకేళీ. అది చాలా మందికి వరం, కొందరికి వ్యసనం - మరికొందరికి శాపం.

పుత్‌పాథ్ పక్కన ఆపిన ఏసి కార్‌లో మధన్, జలంధర్, ప్రణవ్, దినీష్, చక్రి పంచపాండవులా బుద్ధిగా కలిసిమెలిసి కూర్చున్నారు.

మధన్ సిగరెట్ వెలిగిస్తు "ఆ భాషాగాడు ఈ రాత్రికైనా అమ్మాయిని తీసుకొస్తాడా?" నిరాశగా అడిగాడు.

"ఒక్కమ్మాయిని కాదు - ఈసారి ఇద్దరు అమ్మాయిలను తీసుకొస్తానని చెప్పాడు" జలంధర్ బీర్‌టిన్ సీల్ తీస్తు అన్నాడు.

"ఇద్దరెందుకూ? డబ్బులు దండగా. ఒక్కమ్మాయి సరిపోతుందిగా?" ప్రవీణ్ చిరాకుగా అన్నాడు.

"షేరింగ్ ఆటో ఎక్కినట్లు ఐదుగురు ఒకే అమ్మాయిని  వాడుకుంటే  కుదరదని  వాడు చెప్పాడు.  అందుకే  ఇద్దర్ని తీసుకొస్తానని చెప్పాడు" చక్రి గుట్కప్యాకెట్ విప్పుతూ అన్నాడు.

"సరే! ఇద్దరుంటే ఇంకా మంచిదేగా. ఎక్స్‌చేంజ్ ఆఫర్‌లో ఇద్దర్నీ ఎంజాయ్ చేయవచ్చు" దినీష్ అనగానే అందరు పక్కున నవ్వారు.

"ఈ సిరునామా ఎక్కడో సెప్పుతారా అయ్యాగారూ" మంగతాయరు తియ్యటి గొంతువిని పంచపాండవులు కార్‌లోంచి తొంగిచూశారు.

పాతికేళ్ళ మంగతాయారు నలిగి, రంగు వెలిసి చీరతో, చేతిలో ట్రాంకు పెట్టెతో, ఓ చిన్న కాగితం ముక్క చూపింది. పేదింటికి చెందిన ఆమెకు సంపాదన లేకపోతేనేం - పుష్కల సంపదతో నిగనిగలాడుతోంది అనుకున్నారు.

ఆమెను పైనుంచికింది చూశారు. ఆమె ఒళ్ళంతా గంధం చెక్కతో చెక్కినట్లు దగదగ మెరిసిపోతోంది. పేదింటికి చెందినా సంప్రాదాయబద్ధంగా కళకళలాడుతోంది. నలుగు మెచ్చేలా వుంది - ఆ నలుగురికి నచ్చేలావుంది. అప్పుడే డ్యూటి దిగుతున్న సూర్యుడిలా ఆమె పెదాలు దోర ఎరుపు రంగులో మనోహరంగా ఉన్నాయి. ఆమె ఎదలు అప్పుడే వికసించిన ముద్దమందారాల్లా నిండుగా ఉన్నాయి. తుమ్మెదవాలని పువ్వులా నిగనిగలాడుతోంది.

ఇంకా వెలుతురు అస్తిమించలేదు. చీకటి ఉదయించలేదు.  ఆ లేత  రేగిపండు రంగుల వెలుతురులో ఆమె వెలిగిపోతోంది. ఆమె పక్కన పదేళ్ళ ఆమె తమ్ముడు జారుతున్న నిక్కరుని పట్టుకుని నిలుచున్నాడు.

ఆ చిరునామ చూసిన మధన్ "ఈ అపార్ట్‌మెంట్ మాధాపూర్‌లోవుంది.  మీరిప్పుడు కెపిహెచ్‌పి కాలనీలో వున్నారు. ఇక్కడి నుంచి ఆరుకిలో మీటుర్లు వెళ్ళాలి" అతివినయంతో చెప్పాడు.

అందరి కళ్ళు ఆమెనే స్కానింగ్ చేస్తున్నాయి. అప్పటికే వాళ్ళు  కామ  దాహంతో గొంతారి  విలవిలాడుతున్నారు. వేడి నిట్టూర్పులతో రగిలిపోతున్నారు. ఈ అమ్మాయి నాటుకోడిలావున్నా ఫేసు, బేసు బాగుందిని మురిసిపోయారు.

"ఆడికి ఎన్నో నెంబర్ బస్ వెళుతుంది అయ్యాగారు?" కొంచెం ఈస్ట్‌గోదావరి యాసతో అడిగింది.

"ఇక్కడి నుంచి బస్సులు లేవు. ఆటోలో వెళ్ళాలి? ఇంతకీ ఎవ్వరింటి కెళ్ళాలి?" ప్రణవ్ ఆమెను ఆసక్తిగా చూస్తూ అడిగాడు.

"మా ఊరి ఎమ్మెల్లే రత్నంబాబుగారు ఉండేది అక్కడేనండి. పనిమనిషి కావాలని ఫోన్ కొడితేను నేను మా తమ్ముడిని ఎంటేసుకుని మొదటి సారు ఇక్కడికి వచ్చాను అయ్యాగారు. ఇంతకీ ఆటోకి ఎంతవుద్దండీ?"  దిగులుగా అడిగింది.  ఆమె దగ్గర  అంత డబ్బు లేదని అర్థం చేసుకున్నారు.

"రెండొందలు తీసుకుంటారు" జలంధర్ ఆమె విశాలమైన కళ్ళను కంటి రెప్ప వేయకుండా చూస్తు చెప్పాడు.

ఆమె ఉలిక్కిపడి " రెండు వందలే!!!?? ఇదెక్కడి అన్యామండీ బాబుగారు. మా ఊరి నుంచి మీ హైదరాబాద్‌కి రావడానికే రైలులో నూటా పది రూపాయలయింది" అన్నది పెదవి విరిచి. పిట్ట వలకు చిక్కినట్లు ఆ నలుగురు కనుసైగలు చేసుకున్నారు.

"అయితే ఆ రెండొందలు నేను ఇవ్వనా?" చిరునవ్వుతో పర్స్‌లోంచి  జలంధర్ నోట్ల  కట్టులు  తీసి చూపుతూ అడిగాడు. ఆ డబ్బు ఆమె కివ్వాలని కాదు. తన దగ్గర చాలా డబ్బుందని చాటడానికి.

ఆమె ముఖం చిట్లించి ఒద్దు అన్నట్లు ఇబ్బందిగా తలాడించింది.

"అక్కా. ఆ  డబ్బు తీసుకో. మన దగ్గర డబ్బు లేదుగా" కుర్రాడు ఆశగా  అన్నాడు.  ఆమె  ఒద్దు అన్నట్లు  సైగ చేసింది.  వాళ్లా  ఆ డబ్బు ఎందుకు ఇస్తానన్నారో అర్థం చేసుకోలేనంత చిన్నపిల్ల కాదు. సకాలంలో  పెళ్లి  జరిగుంటే  ఇద్దరు  పిల్లలను  కనేది.  చాలా ఎదిగింది. ఆమె అందాలు ఇంకా ఎదిగాయి. అందుకే ఒదిగి ఉండాలనుకుంటోంది.

"పోరి బాగుందిరా. తీసుకెళదామా?" దినీష్ మెల్లిగా ఇంగ్లీష్‌లో అడగగా మిగతా ముగ్గురూ తలలు ఊపారు.

"డబ్బుకు లొంగేలా లేదుగా?" దనీష్ పెదవి విరిచాడు.

"మంత్రాని లొంగనిదానిని తంత్రంతో లొంగదీసుకోవాలి,  తంత్రానికి  కూడా  లొంగని  దానిని  కుతంత్రంతో  లొంగదీసుకోవాలి" చక్రీ చక్రం తిప్పుతూ హిందీలో అన్నాడు.

"ఇలాంటి ఊరి పోరీలు ఏం చేసినా కిక్కురు మనకుండా ఊరికి పారిపోతాయి. ఎత్తుకెళదాం మామా" మథన్ మదమెక్కిన కళ్లతో హిందీలో అన్నాడు.

ఆమెకు ఏమీ అర్థంకాలేదు. ముందుకు కదిలింది.

ఆమెను పిలిచి "డబ్బు తీసుకుపోయినా పర్వాలేదు. మేము అదే దారిలో వెళుతున్నాము. రండి. అక్కడ దిగబెడతాము" వినయంతో చెప్పాడు మథన్.

ఆమె సంకోచిస్తు "పర్వాలేదు అయ్యగారు. మేము నడిచి వెళ్లగలము" అన్నది తమ్ముడి చేయిపట్టుకుని భయంగా నడుస్తూ. కారణం తెలియదు. కాని వాళ్లను చూడగానే ఆమెకు ఎందుకో భయమేసింది. వాళ్లు ఆలోచనలో పడ్డారు.

కుర్రాడు ఆమెను చిరాకుగా చూస్తు "ఆ ఇల్లు దొరకదు. ఇప్పటికే రెండు గంటలుగా నడిపిస్తున్నావు. ఇన నడవడం నావల్ల కాదు" అని మొండికేస్తు రోడ్డు మీదే కూర్చున్నాడు.

ఆమె మాట్లాడలేక పోయింది. వాళ్లకు సంతోషంగావుంది. అందుకే గుంటనక్కల్లా అతివినయం చూపుతు జలంధర్ "చూడమ్మాయ్. సిటికి కొత్త దానిలా వున్నావు. రోజులు మంచివికావు. నువ్విలా ఒంటరిగా వెళ్లితే పోకిరి ఎదవలు ఏమైనా చేస్తారు. పైగా చీకటి పడుతోంది. నిన్ను తీసుకెళ్లి ఆ అడ్రస్‌లో దింపుతాము. మాకు నీలాంటి అక్కా చెల్లెళ్లు లేకపోయిన లవర్స్ ఉన్నారు. రండి" అని ఆమెకు ధైర్యం చెప్పారు.

గొర్రె కసాయివాడినే నమ్ముతుంది. ఎందుకంటే వాడి చేతిలో కత్తి ఉంటుంది. ఆ కత్తితో తనను కాపాడతాడు అనుకుంటుంది. కాని ఆ కత్తితో తన పీకే కోస్తాడని ఊహించదు. ఇలాంటి అమాయకులు సరిగ్గా ఇలాంటి వాళ్లకే పడతారు.

ఆమె కార్ వెనక సీట్‌లో ఎక్కి కూర్చుంది. ఇద్దరు ముందు, మిగతావాళ్లు వెనక కూర్చున్నారు. కుర్రాడు ఆమె ఒడిలో కూర్చున్నారు. కార్ చాలా మెల్లిగా బయలు దేరింది. వాళ్లకు బాగా చీకటిపడితే కానీ వాళ్ల కోరిలు తెల్లారవు.

వెనక సీట్‌లో మంగతాయరు పక్కన కూర్చున్న జలంధర్ "మా నాన్న ఏమ్.పి. రెండు వందల ఆస్తి ఉంది. వాడి నాన్న బిజినెస్ మెన్. వంద కోట్ల ఆస్తిపరుడు. అందరం గొప్పింటివాళ్లమే. నీకు ఆ ఇంట్లో పని దొర్కపోతే చెప్పు. మా ఇంట్లో పనిలో పెట్టుకుంటాను. సిటిలో పనివాళ్లు దొరకరు" ఆమెను గుంటనక్కలా ఆవురావురంటూ చూస్తు అన్నాడు.

కుర్రాడు, ఆమె కిటికీ లోంచి సిటి అందాలు చూస్తు మురిసిపోతున్నారు.

"వాళ్లు నెలకు జీతం ఎంతిస్తానన్నారు?" ప్రణవ్ అడిగాడు.

"వాళ్ల ఇంట్లోనే తల దాచుకుంటాము. మూడు పూటలు వండితే, మాకు రెండు వేలిత్తామన్నారండీ" మురిసిపోతూ అన్నది.

అందరు పక్కున నవ్వారు.

దినేష్ నవ్వాపుకుంటూ "వాడెవడో నీ అమాయకత్వాన్ని వాడుకుంటున్నాడు. మా ఇంటి వనిమనిషికి నెలకు పది వేలు ఇస్తున్నాము తెలుసా? నువ్వు ఒప్పుకుంటే మా ఇంట్లో చేరిపో - నెలకు ఇరవై వేలిస్తాను" అన్నాడు.

కుర్రాడు సంతోషంతో "అక్కా! ఒప్పుకో అక్కా. ఇరవై వెలిస్తే మన కష్టాలు తీరిపోతాయ్" అన్నాడు.

వాడి నోరుమూస్తు "వద్దు అయ్యగారు. మా అమ్మగారు ఆ అయ్యగారి ఇంట్లో పని సేసేది. ఓసారి అయ్యగారికి మాటిచ్చాము. పైగా రెండు వేలు అడ్వాన్స్ తీసుకున్నాము. ఇచ్చిన మాట తప్పితే బాగోదండీ" అన్నది.

అందరు నవ్వారు. అప్పటికే కార్ కొండాపూర్ కొండల్లోకి వచ్చింది. కార్‌ని ఇంకా మెల్లిగా తిప్పుతున్నారు. బాగా చీకటి పడాలని.

చక్రి సిగరెట్ వెలిగిస్తు "నీకు పెళ్లి అయ్యిందా?" అడిగాడు.

ఆమె సిగ్గుపడుతూ "ఇంకా కాలేదు అయ్యగారు" అన్నది.

"రిబ్బన్ కటింగ్ అయ్యిందా?" జలంధర్ కసిగా అడిగాడు.

ఆమె నవ్వి "అబ్బే! నేను జడకు రొబ్బన్‌ను వాడను. తిరనాళ్లకు జడగంటలు వాడతానంతే" అన్నది.

పంచపాండవులు పక్కున నవ్వారు.

ఆమె ఆశ్చర్యపోతూ "ఎందుకు నవ్వారు?" అడిగింది.

"రిబ్బన్ కటింగ్ అంటే బోణీ అయ్యిందా? అని అర్థం" చక్రి గుసగుసలాడాడు.

ఆమె నవ్వుతూ "బోణికాకపోవడం ఏమిటీ? నా చిన్నప్పుడే అయ్యింది. మా అమ్మ నన్ను నాలుగో ఏటన్ మా ఊరి సర్పంచ్ ఇంట్లో అంట్లుతోమే పనిలో పెట్టింది. నా మొదటి జీతం వంద రూపాయలు. అదే నా బోణీ జీతం. ఇప్పుడు రెండు వేల జీతం వరకు ఎదిగాను" అన్నది.

వాళ్లు మళ్లీ నవ్వారు.

చక్రి తలబాదుకుని ఇంగ్లీష్‌లో "దీనికి బాడి పెరిగిందే కానీ బ్రెయిన్ పెరగలేదు" అన్నాడు.

ఆమె ఆశ్చర్యంగా చూసింది.

# 30. శృంగార శంఖారావం

హరివిల్లు అపార్ట్‌మెంట్‌లోకి దిగిన రోజే విరించి కన్ను కింది పోర్షన్‌లో ఉన్న లలిత ఆంటి మీద పడింది. కాని ఆమె చాలా గంభీరంగా, మగాళ్ల వైపు కన్నెత్తి చూడకుండా చాలా హుందాగా కనిపించింది. ఆమెకు ఇంకా పెళ్లి కాలేదు అన్నట్లు పడుచుదనంతో కనిపించింది. కోక కనిపిస్తే తోకాడించే అతనికి ఆమెను చూడగానే నోరూరింది.

అతను సామాన్లు సర్దుతుంటే లక్ష్మివచ్చి వినయంతో వచ్చి "పని మనిషి కావాలని వాచ్‌మెన్‌కి చెప్పారటా. నేను వాచ్‌మెన్ భార్య నండి. ఈ అపార్ట్‌మెంట్‌లో నాలుగిళ్లలో పని చేత్తానండి. మీ ఇంట్లో కూడా పని సేయగలనండే" పక్కా పల్లెటూరు నాటుయాసతో మాట్లాడింది.

ఆమె అందంగా లేకపోయినా మంచి వయసులో ఉంది. అతను ఆమెతో చాలా నమ్రతగా మాట్లాడి, అడినంత జీతానికి ఒప్పుకుని లారీలోంచి దింపిన సామాన్లు అన్ని గదుల్లో సర్థించాడు.

ఆమె "అమ్మగారు రాలేదాండీ?" చొరవగా అడిగింది.

"రాలేదు. ఆమె బ్యాంక్‌లో ఉద్యోగి. హైదరాబాద్‌కి ట్రాన్స్‌ఫర్ పెట్టింది. ఆమె వస్తే సంసారిని, రాకపోతే బ్యాచిలర్ని" అని ఆమెను మాటలలోకి దింపాడు. తరువాత మెల్లిగా ఆ లలిత ఆంటి గురించి అడిగాడు. ఆమె

ఆమె గలగల మాట్లాడుతూ "ఆమె పేరు లలితమ్మగారండి. డైరెక్టర్ రఘుగారు లేరూ. ఆయన భార్యండి. బాగా డబ్బున్న వాళ్లండీ" చెప్పింది.

అతను ఆశ్చర్యపోతూ "ఆ డైరెక్టర్ మొన్న ముంబాయ్ హీరోన్‌తో రెడ్ హైండెడ్‌గా దొరికినట్లు పేపర్లో పడింది కదూ?" అడిగాడు.

"అలాంటి పాడు వార్తలు మాకు తలీదండీ. మొత్తానికి అతను మంచివాడు కాదని అమ్మలక్కలు అనుకుంటారు. కాని లలితమ్మగారు మాత్రం బంగారమండీ. ఆ తిరుగుబోతు మొగుడు ఎన్ని చెడు తిరుగుళ్లు తిరిగినా ఆమె మాత్రం సెమించి సంసారాన్ని ఈడ్చుకొస్తోంది. అదే మరో ఆడది ఉంటే ఆ మొగుడ్ని వదిలేసి పారిపోయేది" అని ఆమె మంచితనం గురించి పది నిముషాలు చెప్పింది.

అలాంటి మంచి వాళ్లను ప్రయత్నించడం సమయం వృదా అని అతను పెదవి విరిచాడు.

ఐనా తన పట్టు విడువలేదు. లలిత బయటికి రాగానే ఏదో ఒక వంకతో ఆమె దగ్గరికి వెళ్లి చిరునవ్వుతో తనను తాను పరిచయం చేసుకోబోయాడు. ఆమె కనీస మర్యాదకోసం చిరునవ్వుతో కూడా చూడలేదు. చెవిటి దానిలా ముఖం చిట్లించి వెళ్లిపోయింది. ఆమె కోసం గుడి నుంచి తీసుకొచ్చిన ప్రసాదం ఇవ్వబోయినా తీసుకోలేదు. అసలు తలెత్తి అతనివైపు కన్నెత్తి చూడలేదు. ఒక్కరోజు, రెండు రోజులు కాదు. దాదాపు నెల రోజులు ఇదే పరిస్థితి. నిప్పుతో ఆడుకోవడం వేరు - చెలగాటం ఆడడం వేరు. మొదటికి చురక పెడుతుంది - రెండోది దహిస్తుంది. అందుకే చాలా జాగ్రత్తగా - అగ్నిమాపక దళం కార్మికుడిలా ఆ నిప్పును చల్లార్చబోయి చివరికి అతనే చల్లబడ్డాడు.

నెల తరువాత, బాగా చనువు పెరిగాక - లక్ష్మీ గలగలా వాగుతూ "నేను పెళ్లి చేసుకుంది మా సొంత బావనండి. వాడు పచ్చి తాగుబోతండి. పేరుకే వాచ్‌మెన్. కాని ఎప్పుడూ తాగి తొంగుంటాడండి. నేనే గొడ్డుచాకిరి చేస్తు ఇల్లుని నెట్టుకొస్తున్నాను. నా కష్టలు ఎన్నని చెప్పుకోను బాబుగారు" దీనంగా చెప్పింది. ఆమెతో చొరవగా మాట్లాడితే చంకనెక్కేలా ఉందని అతనికి అర్థమయ్యింది.

ఆమె చేతిలో వెయ్యి రూపాయలు పెట్టి "నీకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా నన్ను అడుగు" అన్నాడు.

ఆమె ముఖం వికసించింది.

మరో వెయ్యి రూపాయలు ఆమె చేతిలో పెట్టి ఆమె ఆ చేతులను వెనక్కి తీసుకోకుండా సిగ్గుపడుతూ "అయ్ బాబోయ్! నేను అలాంటి దానిని కాదండీ బాబూ" మెలికలు తిరిగింది.

"నేను మాత్రం అలాంటి వాడినేంటండీ బాబూ" ఆమెను అనుకరిస్తునే ఆమె చేతిలో వెయ్యి రూపాయలు పెట్టాడు.

"సాయంత్రం తానమాడి... తల్లో మల్లెపులు పెట్టుకుని వత్తానండీ" సిగ్గుపడింది.

"నువ్వు రాకూడదండి. నీకు తెలిసిన అమ్మాయిలుంటే గుట్టు చప్పుడు కాకుండా పిలుచుకునిరావాలండీ? ఇంతకంటే ఎక్కువ డబ్బు ఇస్తాత్తానండి?" ఆమెలా మాట్లాడుతూ కవ్వించాడు.

"అయ్‌బాబోయ్ నేను అలాంటిదానిని కాదండీ"

"ఇలాంటి పని చేయడం కంటే అలాంటి పని మేలు కదండీ?"

"నిజమే అనుకొండీ. కానీ నాకు ఎవ్వరూ తెలియదండీ"

"నీకే తలియకపోతే నాలాంటి కొత్తవాడికి ఎవరు తెలుసండీ."

అతనిని అమ్మాయిలను అందిస్తు అందినంత డబ్బు దండుకోవాలని అనుకుంది.

మరుసటి రోజు లక్ష్మీ ఓ పనిపిల్లలను తీసుకొచ్చింది.

ఆమెను చూడగానే విరించి చిన్న బోయాడు. ఆమె చేతిలో ఐదు వందలుపెట్టి తిప్పి పంపాడు. మంచి అమ్మాయిలను తీసుకురమ్మని లక్ష్మీకి చెప్పి మరో వెయ్యి రూపాయలు ఇచ్చాడు.

ఆ మరుసటిరోజు లక్ష్మీతో లలిత కూడా వచ్చేసరికి విరించి కాళ్ల కింద నేల కదిలింది. అది కలో - నిజమో కూడా అర్థంకాలేదు. వెతకబోయిన తీగ చేతికి తగలడమంటే ఇదే అని పులకించాడు. కాని ఆమె గురించి లక్ష్మీ చాలాసార్లు గొప్పగా చెప్పింది. అలాంటి డబ్బున్న లలిత అక్రమ సంపాదనకోసం పనిపిల్లతో వచ్చేసరికి ఇంకా నమ్మలేకపోతున్నాడు.

హాలులో కూర్చున్న అతను లేచినిలుచుని ఎంతో గౌరవిస్తు "నమస్తే ఆంటీ! కూర్చోండి. టీ తీసుకుంటారా? కాఫీ తీసు కుంటారా?" అడిగాడు.

"అబ్బేబు! నేను అలాంటివి తాగనండి. కావాలంటే మీరు తాగండి" ఆమె చిరుమందహాసంతో గౌరవంగా మాట్లాడింది. మొదటిసారి నోట్లోంచి ముత్యాలు రాల్చింది. ఆమె పట్టు చీరలో, తల నిండా మల్లేలు పెట్టుకుని, నుదుటికి రెండు బొట్లు పెట్టి, చెక్కిళ్లకు గంధం పూసి, అప్పుడే గుడికి వెళ్లి వచ్చినట్లు చాలా పవిత్రంగా కనిపించింది. చాలా హుందాగా ఉంది.

ఆమెను ఇంకా ఆశ్చర్యంతో చూస్తున్నాడు. అది కలకాని తెలుస్తోంది. అయినా నమ్మకం కుదరలేదు. అలాగని అసలు విషయం కదిపేందుకు ధైర్యం చాలలేదు. ఆమె ఎందుకొచ్చిందో తెలియనట్లు ఆ ఇంటిని పరిశీలించి చూస్తోంది.

"కూర్చోండి. మీరేం తీసుకుంటారు?" వినయంతో అడుగాడు - అసలు విషయం చెప్పడానికి సాహసం చేయలేక.

"అబ్బే! ఏమీ వద్దండి. మీ ఇల్లు చూసేందుకు వచ్చాను. బాగుంది. వెళతాను" అన్నది.

అది గమనించిన లక్ష్మీ "ఈ రాచమర్యాదలు తరువాత చేసుకుందురు లెండి. మనం ఈ పోర్షన్‌లోకి దూరుతుంటే ఎదురింటి విజయలచ్చిమి డేగ కన్నేసింది. దానికి అనుమానం రాకముందే త్వరగా పనిముగించుకొని బయటపడదాం. ముందు పడగ గదిలోకి వెళ్లి అసలుపని చూడండీ" అని ఇద్దర్ని గదిలోకితోసి బయటనుంచి తలుపేసింది.

గదిలోకి వెళ్లాక - లలిత ఆంటి ఇందుకోసం వచ్చిందా అన్నట్లు విపంచి ఇంకా నమ్మలేక ఇంకా ఆశ్చర్యంతో చూస్తున్నాడు. అయినా డబ్బుంటే ఎవరికి చేదులే అనుకున్నాడు. ఇంకా అతను చొరవ తీసుకోడానికి జంకుతున్నాడు.

లలిత చిరునవ్వుతో మంచం మీద కూర్చుని పైటకొంగు పిన్నీస్ తీస్తు "మీరు ఈ అపార్ట్‌మెంట్‌లోకి దిగిన మొదటిరోజే నా గురించి అడిగారని లక్ష్మీ చెప్పింది. నిజమేనా?" ఆమె నోట్లోంచి ఈసారి వజ్రాలు రాలాయి.

అవును అన్నట్లు అతను సిగ్గుపడుతూ తలూపాడు.

"అంతబాగా నచ్చానా?" ఆ పదాలు కెంపుల్లా ఆమె పెదాల వెంట రాలుతుంటే ఆమె కళ్లు రత్నాల్లా కవ్విస్తున్నాయి.

అవును అన్నట్లు అతను మెలికలు తిరుగుతూ మళ్లీ తలూపాడు.

"నేను కూడా అపార్ట్‌మెంట్‌లో దిగిన మొదటిసారి నిన్ను చూసి 'ఎవడే ఆ కుర్రాడూ?' అని లక్ష్మీని అడిగాను. నీ గురించి అంతా చెప్పింది. నెల రోజులుగా నేను నిన్ను కంటి రెప్ప వేయకుండా గమనించాను" అన్నది.

అతను ఆశ్చర్యంతో "మరి నేను పలుకరిస్తే ఎందుకు జవాబివ్వలేదు?" అడిగాడు.

"నేను నీతో మాట్లాడితే మాటామాటా పెరుగుతుంది. అపార్ట్‌మెంట్ ఆడాళ్లు నా గురించి చెడుగా అనుకుంటారు. అది నాకు ఇష్టంలేదు. ఏంచేసినా నలుగురికి తెలియకుండా నాలుగు గోడల మధ్య గుట్టుచప్పుడు కాకుండా జరగాలి. అదీ నా పాలసీ. కబుర్లు తరువాత మాట్లాడుకోవచ్చు - ముందు పని చూడు. లేకపోతే లక్ష్మీ తలుపు కొడుతుంది. దానికి తొందరెక్కువా" అని అతనిని దగ్గరికి లాక్కుంది.

ooo

స్వర్గమంటే ఎక్కడో లేదు - లలితలో దాగిఉందని తెలుసుకున్న విరించి చాలా రిలాక్స్‌గా మంచం మీది నుంచి లేసి అల్మారాలో దాచిన డబ్బులోంచి ఐదు వేల రూపాయలు తీసి లెక్క పెట్టాడు. అలాంటి గొప్ప అంతగత్తెకు మరీ అంత తక్కువిచ్చి అవమాన పరిస్తే మరోసారి రాదని పది వేలు లెక్క పెట్టి కివ్వబోయాడు.

ఆమె ఉలిక్కిపడి "అంటే నేను వొళ్లమ్ముకునే దానిలా కనిపిస్తున్నారా రాస్కేల్?" కోపంతో ఎర్రపడిన ముఖంతో నిలదీసింది.

అతను ఉలిక్కిపడి "అంటే డబ్బు ఇస్తానని లక్ష్మీతో చెప్పాను. మీరు ఆమె ద్వార వచ్చారు కాటట్టి....." ఆగిపోయి బిక్కుబిక్కున చూశాడు.

ఆమె కోపంతో చకచక చీర కట్టుకుంటూ "దానితో రావడం నాదే బుద్ధి తక్కువా? ఆ డబ్బేదో దాని ముఖాన కొట్టు. నేను నీలాంటి మగాళ్లను వంద మందిని కొనగలను. మైండిట్" అవమానంతో అన్నది.

అతను వెంటనే ఆ డబ్బు తీసి ప్యాంటులో పెట్టుకుని ఆమె చేతులు పట్టుకుని దీనంగా బతిమాలుతూ "సారి లలిత గారు. మీరు ఇంతమంచివారిని తెలియక నోరు జారాను. నన్ను క్షమించండి" ఆమె కాళ్లు పట్టుకోబోయాడు.

ఆమె శాంతించి "సర్లే. మరోసారి డబ్బు ఇచ్చి నన్ను కొనాలని చూడకు" మందలించింది. అతను ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"డబ్బు తీసుకోని నేను ఇలా ఎందుకొచ్చానా అని ఆశ్చర్యపోతున్నావు కదూ?" సూటిగా చూస్తు నిలదీసింది.

## 33. కసి + క్రోదం + పగ = ప్రతీకారం

విశాల్ కళ్ళు అతని మాట వినట్లేవు. ఎంత బిగపట్టినా కళ్ళ నుంచి దారలు జారుతూనే వున్నాయి.

అతనికి ఎదురుగా కూర్చున్న లాయర్ విశ్వనాథం చెమ్మగిల్లిన కళ్లతో "మీచెల్లి పావనికి జరగరాని అన్యాయం జరిగింది బాబు. వాళ్లు మనుషులా? పశువులా? పశువులు బెటర్. నాలుగు మగపశువులు పోటీ పడితే, ఒక దానిని మరొకటి కుమ్ముకుంటాయి. గెలిచి మగ పశువు మాత్రమే ఆడపశువుని అనుభవిస్తుంది. పైగా ఆ ఆడ పశువుని మిగతా మూడు మగపశువులు బలవంతం చేయకుండా దాని శీలా నికి కాపలాకాస్తుంది. మరి ఇదేమిటీ? ముక్కు పచ్చలారని మీ చెల్లిని ఇద్దరు పట్టుకుంటే, ఒకడు పైశాచికంగా మానభంగం చేయడమేమి టి? ఒకడి తరువాత మరొకడు మానభంగం చేయడమేమిటి? దానిని మరో మగముండా కొడుకు సెల్ పోన్‌లో షూట్ చేయడం ఏ మిటి? ఎక్కడికి వెళుతోంది మన సభ్యసమాజం? మనం ఎవరి చుట్టు బతుకుతున్నాము? రామాయణం చదివిన జాతామనది? భగవద్గీ తను పాటించే సంప్రదాయమా మనది?" ఎంతో ఉద్వేగంతో నిలదీసాడు.

విశాల్ కళ్ళు మూసుకున్నాడు. గట్లుతెగిన చెరువులా కన్నీళ్లు కారుతూనే ఉన్నాయి.

"అక్కడితో ఆగకుండా పోలీస్ కేస్ పెడితే ఆ వీడియోను 'యూ ట్యూబ్'లో పెడతామని మీ చెల్లిని బెదిరించడం ఏమిటి? దీనిని మించిన అమానుషం మరోటి వుంటుందా? ఆ ఎదవలు ఒక్క తండ్రికి పుట్టిన వాళ్లేనా? వాళ్ల తల్లులు ఎంతమందితో కాలుజారి ఆ ఎదవ లను కన్నారో కదా? మీ చెల్లెలు పోలీస్ కేస్ పెట్టి వాళ్లకు 'అభయ చట్టం' కింద శిక్ష పడేలా చేయల్సింది. దానివల్ల మీ చెల్లికి ఒరిగేది ఏ మీఉండదు. కానీ చాలామంది అమ్మాయిలను మానభగం నుంచి రక్షణ దొరికేది. కాని మీ చెల్లెలు తొందరపడి ఆత్మహత్య చేసుకుంది బాబు" చెమర్చిన కళ్లు తుడుకున్నాడు.

"జరిగిందేదో జరిగింది సార్. ఆ రాక్షసులకు శిక్ష పడాలన్నదే మా చెల్లెలు చివరికోరిక. ఆమె కోరిక తీరితే చాలు. అలాంటి ఎదవలు చాలా మంది జనారణ్యంలో సంచరిస్తున్నారు. వాళ్లను మార్చడం మావల్ల కాదు. మీవల్లే సాధ్యం. నేను ఫీజు పెద్దగా ఇచ్చుకోలేను. మీరు చిన్నలాయర్ అయినప్పటికీ చాలా నిజాయితి పరులనే పేరుందని తెలిసి వచ్చాను. కాబట్టి ఫీజు......" ఎర్ర బడ్డ కళ్లను తుడుచుకుంటూ అన్నాడు విశాల్.

"ఫీజు అక్కరేదు. ఈ కేసును నేను ఉచితంగా వాదిస్తాను. ఎన్నో కేసులు ఇలా వాధించాను కాబట్టి 'చెట్టుకింది ప్లీడరుగా' మిగిలిపో యి స్కూటి వాడుతున్నాను. నా అసిస్టెంట్లు బెంజ్‌కార్లు వాడుతున్నారు.

"మరీ ఉచితంగా వద్దు...ఎంతో కొంత ఇస్తాను"

"వద్దు బాబు? ఎందు కంటే ఇంటర్ చదువుతున్న హర్ష అనే కూతురూ నాకుంది. ఆమె భవిష్యత్తు నాకు ముఖ్యం. నలుగురు నేరస్తు లను వదిలేస్తే నలబై మంది నేరస్తులు మారతారు. రేపు ఆమెకు కూడా ఇలాంటి అన్యాం జరగొచ్చు" భయంగా అన్నాడు.

విశాల్ కృతజ్ఞతాపూర్వకంగా చేతులు జోడించి "మీలాంటి లాయర్లు ఉన్నారుకాబట్టే న్యాయం నాలుగుపాదాల మీద నడవకపోయినా ఒంటికాలు మీద కుంటుంతోంది" అని లేవబోయాడు.

"ఆ ఎదవలు షూట్ చేసిన ఆ రెప్ సీన్ మెమొరికార్డ్ నా కివ్వు బాబు. దానిని నేను జడ్జిగారికి చూపిస్తాను. ఇక వాదోపవాదాలు ఏమీ లేకుండానే 'అభయ చట్టం' కిందా ఆ ఎదవలకు ఇట్టే ఉరిశిక్ష పడుతుంది. నువ్వు మాత్రం జాగ్రత్తగా వుండాలి. ఆ నలుగు ఎదవల తండ్రులలో ఇద్దరు కోటీశ్వరులు, ఒకడు ఏమ్.పి. కొడకు, ఒరొకడు పోలీస్ ఆఫీసర్ తమ్ముడు. ఆ ఎదవలను కాపాడుకోడానికి వాళ్లు ఎంత నీచానికైనా దిగజారుతారు. జాగ్రత్తగా ఉండు" భయంతో హెచ్చరించాడు.

విశాల్ కన్నీళ్లు దిగమింగుకుంటూ "ఏరోజైతే నా చిట్టి చెల్లెలు మానం పోగొట్టుకుందో ఆ రోజే నా ప్రాణం పోయింది సార్. ఈ శవాన్ని వాళ్లు చంపలేరు" అని మెమొరికార్డ్ అతనికిచ్చి జీవశ్చవంలా వెళ్లాడు.

ooo

పావని మానభగం వార్త టివిలో, దినపత్రికలో సంచలనం రేపింది. పావనికి అంతిమయాత్రకు మహిళాలోకం తరలివచ్చి కన్నీటి వీడ్కోలు చెప్పింది. కొవ్వొత్తుల ర్యాలి తీసి నగరాన్ని స్థంభింప చేశాడు మహిళా సంఘాలు. వాళ్లు విశాల్‌కు వెన్నంటి వున్నందువల్ల అధి కార యంత్రాంగం కదిలింది. పారిపోయిన ఆ నలుగురు రేపిస్టులను పోలీసుకు అరెస్ట్ చేసి కోర్టులో నిలుచోపెట్టారు.

జడ్జి వాళ్లను పదిహేను రోజులు రిమైండ్ ఖైదీలుగా జైలుకు పంపారు. అందరు సంతోషించారు. క్రమంగా కేసు విచారణ జరుగు తోంది. రెండేళ్లు గడిచాయి. ఈ కేస్ గురించి అందరు దాదాపు మర్చిపోయారు. విశాల్ ఎప్పటిలాగే సాఫ్ట్వేర్ ఇంజనీర్గా తన ఉద్యోగం తాను చేసుకుంటున్నాడు.

సరిగ్గా మధ్యాహ్నం నాలుగు గంటల పది నిముషాలు. మానవత్వం మంట కలిసిపోయిన వేళ.... జడ్జి తుది తీర్పు చదువుతూ పావని కి రేప్ చేసిన మెమొరి కార్డ్ని కోర్టుకి ఇవ్వలేకపోయారనీ, మెడికల్ పరీక్షల ఆధారంగా అరెస్ట్ చేసిన కుర్రాళ్లు నిర్దోషులని తేల్చాడు. అస లు రేపిస్టులను పట్టుకోవాలని కొసమెరు వినిపించాడు.

ఇది ఎక్కడి న్యాయమని మీడియా కోడై కూసింది. విశాల్ చాలా కృంగిపోయాడు. పావని శవాన్ని మొసిన రోజు కూడా అతను అంత గా కృంగిపోలేదు. హైకోర్టు కెళ్లమని ఎందరో సలహా ఇచ్చినా విశాల్ పట్టించుకోలేదు. ఆ నలుగుర్ని నరికి చంపుదామని అతని మిత్రులు విశాల్నించ్చగొట్టినా పట్టించుకోలేదు.

భయపడ్డాడు. అడుగడుగునా జరిగే అన్యాయాలకు, అవినీతికి బాగా భయపడ్డాడు. గజగజ వణికాడు.

ఎవరిని నమ్మాలి?

ఎవరు మార్చుతారీ కుళ్లిన వ్యవస్థను?

ఎప్పుడు మారుతుందీ సమాజం?

ఎవరు ఆ మార్పును మొదలు పెడతారు?

అసలు ఎక్కడినుంచి మొదలు పెట్టాలి?

చిన్న స్కూటీ మీద కోర్టు కెళ్లి, చెట్టుకింద కూర్చుని నోటరీలు చేసుకునే విశ్వనాథం పాతిక లక్షల కార్లో దర్జాగా తిరుగుతున్నాడు. నొటరీలు చీపని మానుకున్నాడు. జూబ్లిహిల్స్లో వెయ్యి గజాల స్థలంలో పెద్ద బంగళా కొన్నాడు. అతని కూతురు హర్షను కార్పొరేట్ కా లేజీలో మెడిసన్లో చేర్పించారు. ఇప్పుడు విశాల్ని కలిసేంత సమయం కూడా అతనికి లేదు.

సినిమా టిక్గా జరిగిన మా పరిణామలు చూశాక విశాల్కి ఏడుపొచ్చింది. ఇదంతా తన కర్మ అనుకుని ఎప్పటిలాగే ఉద్యోగానికి వెళ్లాడు.

ఎవ్వరికీ సంబంధం లేని కాలం, కనికరం లేకుండా తన పని తాను చేసుకుంటూ హాయిగాసాగిపోతోంది. అంతా ప్రశాంతం... తూఫా ను ముందుండే ప్రశాంతత.....అంతా నిశ్శబ్దం.....

ooo

రాత్రి పది గంటల నలభై ఆరు నిముషాలు. మంట కలిసిన మానవత్వానికి మరింత ఆజ్యం పోసిన వేళ....చాలా టెన్షన్తో గదిలో ప చార్లు చేస్తు విశ్వనాథ్కి సెల్ఫోన్లో మిసేజ్ వచ్చింది. అతని కూతురు వర్ష కనిపించక రెండు రోజులు. వణికే చేతులతో కంప్యూట్ ముందు కూర్చుని మెసేజ్లో వచ్చిన 'యూ ట్యూబ్'లోని అడ్రస్లోకి వెళ్లాడు.

అప్పటికే ఆ వీడియోని పది లక్షల మంది చూశారు. వెంటనే వీడియో లింక్ మీద క్లిక్ చేశాడు. చావుకేకలు వేస్తు ఆర్తనాథాలు చే శాడు. పిచ్చి పట్టినవాడిలా గెంతాడు. తల బాదుకుంటూ పిచ్చివాడిలా అరిచాడు.

విశ్వనాథ్ కూతురు హర్ష విశాల్కి ఎదురుగా అర్థనగ్నంగా నిలుచుని చావు కేకలు వేస్తోంది. ఆమె అందాలు విశాల్లోన్ని కామాన్ని పెం చడం లేదు. కసిని పెంచుతున్నాయి. అప్పటికే ఆమె పంజాబి డ్రెస్ తీసుంది. బ్రా పూర్తిగా చినిగిపోగా రెండు చేతులతో ఎదను కప్పుకుం ది. భయంతో గజగజ వణుకుతోంది. పిచ్చిదానిలా కేకలేస్తోంది.

విశాల్ ఏడుస్తూ ఆమె కాళ్లు పట్టుకుని "సారి. నువ్వు నాకు చెల్లిలాంటి దానివే... అయినా నిన్ను రేప్ చేయక తప్పడంలేదు బంగా రం. ఈ దుర్మార్గుడిని క్షమించు" ఆమె లెగ్గిని కిందికి లాగాడు.

ఆమె చావు కేక వేస్తు "మా నాన్న చేసిన తప్పుకు నన్ను శిక్షిస్తావురా ఈడియెట్" ముఖం మీద తుపుక్కున ఉమ్మి నిలదీసింది.

ఆమె చెంప పగులగొట్టిన విశాల్ గట్టిగా అరుస్తు "మీ అమ్మ లాయరైతే దానిని రేప్ చేసేవాడిని. కాని మీ నాన్న మగాడు. నీ తల్లిని రేప్ చేస్తే నీ తల్లి అందాలను వాడు కొత్తగా ఏం చూస్తాడు? ఆ ముసలి దానికి భవిష్యత్తు లేదు. దానిని రేప్ చేసినా ఆ నీచుడి కంట కన్నీరు కారదు. వాడికి కన్న కూతురు అంగంగాలు చూడాలి. నేను నా చెల్లిని నగ్నంగా చూసి ఎంతగా ఏడ్చానో వాడూ కూడా నిన్ను చూసి అలాగే ఏడవాలి. రేప్ అంటే ఎంత భయంకరంగా వుంటుందోవాడికి తెలియాలి. ఓ ఆడదానిని రేప్ చేస్తుంటే ఆమె అన్నయ్యకు, తమ్ముడికి, తండ్రికి ఎంత బాధగా వుంటుందో నీ వాడికి తెలియాలి" అని ఆమె డ్రాయర్ కూడా లాగేశాడు.

ఆమె నగ్నంగా నిలబడి ఆర్తనాదాలు చేస్తోంది.

## 36. ఊరిలో కోటి కోరికలు

కిరణ్మయికి ఊరి కొత్త కాదు. చాలా సార్లు తన తండ్రి నిర్మాత వెంకయ్యాతో షూటింగ్ చూసేందుకు వచ్చింది. కాని ఈసారి కొత్తగా ఉంది. ఎందుకంటే మొదటి సారి ఆమె హీరోయిన్‌గా నటిస్తు, పరాయి కంపెనీలో పనిచేస్తు ఇలా వచ్చింది. అంతకుముందు తమ కంపెనీలో పని చేసే నటీనటులకు, సాంకేతిక నిపుణులకు ఎలాంటి లోటుపాట్లురాకుండా మర్యాదలు చూసేది. కాని ఇప్పుడు ఆమె బాగోగులు నిర్మాత సుధాకర్ చూసుకుంటూ మర్యాదలు చేస్తున్నాడు. గొప్ప అనుభూతిగా, గౌరవంగా, గర్వంగాను ఉంది. కంటికి రెప్పలా కాదు - కంటి కాటుకలా చూసుకుంటున్నాడు.

ఆ నిర్మాత లోగడ ఆమె కంపెనీలో ప్రొడక్షన్ మేనేజర్‌గా పని చేశాడు. ఆ సినిమా దర్శకుడు విశాల్ కూడా ఆమె కంపెనీలో సహాయ దర్శకుడిగా పని చేసి ఎదిగినవాడే. అందుకే అందరు ఎంతో గౌరవంగా చూసుకుంటున్నారు. ఆమెకు సినిమా రంగం గురించి పూర్తిగా తెలుసు.

ఆమె చిన్నప్పుడు చిన్న చిన్న పాత్రలేసింది. కాని ఇప్పుడు ఎదిగింది. పెద్ద పెద్ద పాత్రలు వేయాలనుకుంటోంది. నాయికగా ఈ కంపనీలో అరంగేట్రం చేసింది.

షూటింగ్ మొదలయ్యిన మూడో రోజు మంచి ఫామ్‌లో ఉన్న యువ హీరో నకుల్ వచ్చాడు. సినిమాల్లో సెంటిమెంట్లు చాలా ఎక్కువ. ఆనాడు చంద్రమోహన్‌తో మొదటిసారి హీరోయిన్లుగా నటించిన శ్రీదేవి, జయప్రద, జయసుధ లాంటి ముప్పయ్ ఆరు మంది హీరోయిన్లుగా పరిశ్రమను ఓ ఊపు ఊపారు.

అలాంటి సెంటిమెంట్ ఇప్పుడు నకుల్‌ని వరించింది. అతనితో తొలిసారి హీరోయిన్‌లుగా నటించిన ఎనిమిది మంది కొత్త అమ్మాయిలు టాప్ హీరోయిన్ల జాబితాలో చేరారు. అతని హస్తవాసి చాలా మంచిదని పరిశ్రమలో పేరుంది. కాబట్టి అతనితో నటించడం పూర్వజన్మ సుకృతమని అమ్మాయిలు పోటీపడతారు. దానిని అతను చాలా తెలివిగా వాడుకుంటాడు. ఏ అమ్మాయిని వదిలిపెట్టడు. షూటింగ్ జరిగనన్ని రోజులు వాళ్లను రాత్రి తన గదికి లాక్కెళతాడు. చాలాసార్లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుపట్టాడు. ఐనా చపల బుద్ధి మానుకోలేదు.

సెంటిమెంట్లను అస్సలు నమ్మని కిరణ్మయికి అలాంటి వాడితో నటించడం సుతారము ఇష్టంలేదు. ఆమె తల్లిదండ్రులకు అంతకంటే ఇష్టంలేదు. ముఖ్యంగా సాటి నిర్మాతగా వెంకయ్యకు ఆ హీరో బాగోతం అంతా తెలుసు. అందుకే ఆ హీరోతో నటించరాదని పట్టుపట్టాడు.

కాని ఆమెకు ఆ సినిమా కథ బాగా నచ్చింది. దర్శకనిర్మాతలు ఆమె ఉప్పుతిన్న విశ్వాసపాత్రులు. సొంత ఆడపడుచులా చూసుకుంటారని ఆమెకు తెలుసు. ఆ అవకాశాన్ని పోగొట్టుకోదలుచుకోలేదు. ఇక హీరో తోకాడిస్తే దానిని కత్తిరించే ధైర్యం, తెగింపు ఆమెకు ఉన్నాయి. అందుకే ఆమె తండ్రిని ఒప్పించింది.

అయినా వెంకయ్యా దర్శకనిర్మాతలని హెచ్చరించాడు. హీరోని ఒళ్లు దగ్గర పెట్టుకుని మసులుకొమ్మన్నాడు, కిరణ్మయిని వాళ్ల చేతిలో పెట్టి షూటింగ్‌కి పంపాడు. తేడా వస్తే ఆ దర్శకనిర్మాతలను పరిశ్రమలో తొక్కేయగల ఆస్తి, పరపతి, పవర్ ఉన్నవాడు.

ఆ విషయం నకుల్‌కి కూడా తెలుసు. అందుకే భయపడి షూటింగ్ మొదటి రోజునుంచి కిరణ్మయిని స్నేహితురాలిగా గౌరవించాడు. ఎంతో మర్యాదగా మసులుకున్నాడు. ఎలాంటి పచ్చి వేషాలు వేయలేదు.

అతని ప్రవర్తనకు ఆమె మురిసిపోయింది. అయితే అతను తన చపల బుద్ధి పోనిచ్చుకోకుండా పని మనిషిగా నటిస్తున్న యువ నటి లావుగా ఉన్న పద్మను ఇట్టే పడేసి, ఆమెను తన సెల్ నెంబర్ ఇచ్చి గదికి పిలిపించుకున్నాడు.

ఆ కక్కుర్తి బుద్ధి చూసి కిరణ్మయిని అతని మీద అసహ్యం పెంచుకుంది. అతను ఎవరితో ఎలాంటి పిచ్చి వేషాలు వేసినా ఆమెకు అభ్యంతరం లేదు, కాని తనతో మాత్రం అలాంటి పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే మాత్రం పళ్లురాల కొట్టాలని నిర్ణయించుకుంది.

నాలుగు రోజులపాటు ఎలాంటి తలపోటు రాకుండా పాట షూటింగ్ హాయిగా సాగిపోయింది. ఆమె కోరుకుంది కూడా అదే.

ఆమె తండ్రికి ఫోన్ చేసిన ప్రతిసారి “నకుల్ చాలా గౌరవంగా మసులు కుంటున్నాడు డాడ్. మనమే అనవసరంగా అతని క్యారెక్టర్ని తక్కువ అంచనావేశాము. మిగతా హీరోల కంటే వెయ్యి రెట్లు మంచివాడు” అని మురిసిపోయింది.

అప్పుడు అతని మనసు కుదుటపడింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Casting+Couch**

* * *